# సాగునీరు కావాలంటే బీఆర్ఎస్ గెలువాలి

- కంబాలపల్లి లిఫ్ట్ పనులు పూర్తయితే 5వేల ఎకరాలకు సాగునీరు
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్
- ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్


తెల్దేవర్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యానాయక్, బీఆర్ఎస్ నాయకులు

చందంపేట, నవంబర్24: రైతులకు సాగునీరు కావాలంటే బీఆర్ఎస్ గెలవాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి, మోత్యతండా, బాపన్‌మోట్‌తండా, బొల్లారం, బండకిందితండా, దేవరచర్ల, యల్మలమంద, ఉస్మాన్‌కుంట, పాతకంబాల పల్లి, సర్కిల్‌తండా, కంబాలపల్లి, పొగిళ్ల, గువ్వలగుట్ట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కంబాలపల్లి లిఫ్ట్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఈ పనులు పూర్తయితే 5వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాగానే పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. అసైన్డ్ భూములకు హక్కు పత్రాలు కల్పిస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. సీఎం కేసీఆర్ మారుమూల మండలాలకు ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను అమలు చేస్తారని హామీ ఇచ్చారు. ఇదిలా ఉంటే వర్షం పడుతున్నప్పటికీ ఎమ్మెల్యే తన ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు. మహిళలు కోలాట ప్రదర్శనలతోఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యానాయక్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, రైతు సమితి అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మల్లారెడ్డి, మాజీ ఎంపీపీ గోవిందు యాదవ్, కేతావత్ హరిలాల్, దేవరకొండ బంజార సంఘం అధ్యక్షుడు లక్ష్మానాయక్, సర్పంచ్‌లు పాపానాయక్, అర్జున్‌నాయక్, దేవానాయక్, గోవర్ధన్,మద్దమడుగు రవి, శవ్వ నారాయణ, శంకర్‌నాయక్, పార్వతిఇమకట్‌లాల్, లాల్‌సింగ్‌నాయక్, చంద్రబాబు, మీ సేవా రమేశ్, రవి, వెంకటయ్య, శ్రీనివాస్, రామకృష్ణ, మున్నయ్యయాదవ్, గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, రవి, పరమేశ్ పాల్గొన్నారు.


తెల్దేవర్‌పల్లిలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి హాజరైన జనం

### మీ సేవ ద్వారా ఉచితంగా దరఖాస్తులు...

చందంపేట మండలంలో మీ సేవ నిర్వహిస్తున్న రమేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాల్డుతూ బీఆర్ఎస్ అమలు చేసే సంక్షేమ పథకాలను మండలంలోని తెల్దేవర్‌పల్లి, పాత తెల్దేవర్‌పల్లి, బొల్లారం గ్రామాలకు చెందిన వారికి ఉచితంగా దరఖాస్తు చేస్తానని తెలిపారు. బీఆర్ఎస్ గెలుపుతోనే మరిన్ని సంక్షేమ పథకాలు పేదలకు అందుతాయని పేర్కొన్నారు.


ఓవరాల్ చాంపియన్ సాధించిన సూర్యాపేటకు చెందిన బాలికల జట్టుతో నందికొండ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, గేమ్స్ చైర్మన్ ఐలయ్య

## క్రీడల్లో గెలుపోటములు సహజం : ఐలయ్య

నందికొండ, నవంబర్ 24: క్రీడల్లో గెలుపోటములు సహజమని నందికొండ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్, గేమ్స్ చైర్మన్ ఐలయ్య అన్నారు. శుక్రవారం పైలాన్‌కాలనీలోని పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ పాలిటెక్నిక్ కళాశాలల అంతర అథ్లెటిక్ గేమ్స్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమిని ఒక అనుభవంగా తీసుకొని ముందుకు పోతేనే విజేతలుగా నిలుస్తారని అన్నారు. క్రీడల్లో ఓవరాల్ చాంపియన్‌గా సూర్యాపేటకు చెందిన అనురాగ కళాశాల విద్యార్థులు నిలిచారు. అధ్యాపకులు వెంకట్, శంకర్, సోమన్న, వేణు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

### బాలుర్ల విభాగంలో విజేతలుగా నిలిచిన కాలేజీలు

వాలీబాల్‌లో కోదాడ అనురాగ కళాశాల ప్రథమం, నాగార్జునసాగర్ ద్వితీయ స్థానాల్లో నిలిచింది. కబడ్డీలో కోదాడ అనురాగ ఫస్ట్, దేశముఖ సెయింట్ మేరీ రెండో స్థానం. ఖోఖోలో నల్లగొండ ఫస్ట్, కోదాడ అనురాగ్ సెకండ్. బాడ్మింటన్ సింగిల్‌లో నాగార్జునసాగర్ ఫస్ట్, నల్లగొండ సెకండ్. బ్యాడ్మింటన్ డబుల్‌లో అనురాగ కోదాడ ఫస్ట్, నల్లగొండ సెకండ్. టెబుల్ టెన్నిస్‌ల సింగిల్‌లో అనురాగ్ కోదాడ ఫస్ట్, నాగార్జునసాగర్ సెకండ్. టెబుల్ టెన్నిస్ డబుల్స్‌లో అనురాగ్ కోదాడ ఫస్ట్, నాగార్జనసాగర్ సెకండ్. చెస్‌లో – అనురాగ్ కోదాడ ఫస్ట్, యాదగిరిగుట్ట రెండో స్థానంలో నిలిచాయి.

### బాలికల విభాగంలో...

వాలీబాల్‌లో సూర్యపేట ఫస్ట్, నల్లగొండ సెకండ్. కబడ్డీలో సూర్యపేట ఫస్ట్ , దేశముఖ సెయింట్ మేరీ సెకండ్. ఖోఖోలో సూర్యపేట ఫస్ట్, నల్లగొండ సెకండ్. బ్యాడ్మింటన సింగిల్‌లో నల్లగొండ ఫస్ట్, సూర్యాపేట సెకండ్. బ్యాడ్మింటన డబుల్స్‌లో నల్లగొండ ఫస్ట్, సూర్యపేట సెకండ్. టెబుల్ టెన్నిస్ సింగిల్‌లో సూర్యపేట ఫస్ట్, నాగార్జునసాగర్ సెకండ్. టెబుల్ టెన్నిస్ డబుల్స్‌లో సూర్యపేట ఫస్ట్, నాగార్జనసాగర్ రెండో స్థానంలో నిలిచాయి.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


గొడకొండ్లలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకట్‌రెడ్డి


ఘడియగౌరారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి

మాల్, నవంబర్ 24: రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంకణాల వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని గొడకొండ్లలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆకుతోట నర్సింహ, కట్కూరి నారాయణ, పులిరాజు, నరేష్, జిట్ట జగదీష్, మ ధు, హరి, లాలూగౌడ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కారు గుర్తుకు ఓటేసి రవీంద్రకుమార్‌ను గెలిపించాలి

కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌ను మరో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని ఘడియగౌరారంలో వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయ మాటలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. ఉజ్జిని నరేందర్‌రావు, శ్రీశైలం తదితరులున్నారు.

### బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం

గుడిపల్లి: బీఆర్ఎస్ రాష్ట్రంలో మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని గుడిపల్లి సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సరితానరసింహులు అన్నారు. శుక్రవారం గుడిపల్లిలోని 4, 5 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రమేశ్, సుధాకర్‌రెడ్డి, రవి, నరసింహ, రమేశ్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామలింగం, వెంకన్న, రవి, వెంకటయ్య, కృష్ణయ్య, పాపయ్య, విష్ణు, భిక్షపతి, నేలపట్ల సతీష్, రాజేశ్, వెంకటయ్య, మస్తాన్, రామాంజనేయులు, అంజయ్య, తదతరులున్నారు.


గుడిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


డిండిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


దేవరకొండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

### ముమ్మర ప్రచారం

డిండి: బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అబ్యర్థి ప్రస్థుత ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ గెలుపును కాంక్షిస్తూ బిఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. సర్పంచ్ మేకల సాయమ్మ, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాసరావు, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు గిరమోని శ్రీనివాసులు, గుర్రం రాములు, మేకలకాశన్న, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతయ్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

### పని చేసే ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలి: శ్యామల

దేవరకొండ : పేదల కోసం పని చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామలారవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పలు వార్డుల్లో తిరుగుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవరకొండ మున్సిపాల్టీలో రూ.100 కోట్ల నిధులతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ పనులు పూర్తయినట్లు ఆమె తెలిపారు. అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు. 'భగీరథ'తో ప్రతి ఇంటికి కృష్ణా జలాలను అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత ప్రభుత్వాల్లో రైతులు ఎరువులు, విత్తనాల కోసం రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేసేవారని ఎద్దేవా చేశారు. సీఎం కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఎప్పుడు ధరాలు చేపట్టలేదని ఆమె గుర్తుకు చేశారు. రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట వేసిందన్నారు. మూడో సారి కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే మరెన్నో పథకాలు అమలు చేయనున్నట్లు ఆమె తెలిపారు. నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ ఇచ్చి రవీంద్రకుమార్‌ను నాలుగో సారి ఎమ్మెల్యే చేయాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ నాయకులు నీల రవికుమార్, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు చేరిపల్లి జయలక్ష్మి, బాబ, పొట్ట మధు మహిళలు తదితరులున్నారు.